RNI NO : TELTEL/2023/89146
Telugu Daily

# శేనార్తి మీడియా

మన యాసే.. మన బలం

తెలుగుదినపత్రిక సంపుటి :2 సంచిక: 350 ఆదివారం 28 డిసెంబర్ 2025 పేజీలు :8 వెల రూ.5

Published from : Karimnagar Circulated to : Adilabad, Warangal, Hyderabad, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy

## రిపోర్టర్లు కావలెను




జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి
శేనార్తి మీడియా
ఆహ్వానం పలుకుతుంది
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేసేందుకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లలలో సంప్రదించగలరు.
77309 83966 98491 98098
9391343644



### తండ్రి అనారోగ్యంతో అప్పులపాలు

**తల్లిదండ్రులను చంపి కుమారుల ఆత్మహత్య**
**మహారాష్ట్ర నాందేడ్‌లో విషాద ఘటన**

ఇద్దరు కొడుకులు కలిసి నిద్రిస్తున్న తల్లిదండ్రులను హత్య చేశారు. ఆ తర్వాత రైలు ముందు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. తండ్రి అనారోగ్యం వల్ల అప్పులపాలు కావడంతో వారిద్దరూ ఇలా చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 3



### వెచ్చదనం కోసం ఇంట్లో నిప్పుల కుంపటి

**అర్ధరాత్రి వేళ విషవాయువులకు ముగ్గురు మృతి**

చలికాలం నేపథ్యంలో గదిలో వెచ్చదనం కోసం మంట రాజేసి ఒక కుటుంబం నిద్రించింది. విష వాయువులు వెలువడంతో ఒక వృద్ధురాలు, ముగ్గురు పిల్లలు మరణించారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నది. బీహార్‌లోని చాప్రా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 3




### నకిలీ ఏజెంట్ల మాటలు నమ్మకండి

**వీసా దరఖాస్తుదారులకు అమెరికన్ ఎంబసీ హెచ్చరిక**

మీడియేటర్ల మాటలు నమ్మి మోసపోవద్దని, వీసా దరఖాస్తుదారులకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో హెచ్-1బీ వీసా ప్రాసెసింగ్, రెన్యువల్స్ ఆలస్యమవుతుండటంపై యూఎస్ ఎంబసీ స్పందించింది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని కొందరు నకిలీ ఏజెంట్లు మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొంది. 3




## ఉపాధి హామీ రద్దుతో
# పేదలకు నష్టం

- దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి ముప్పు
- ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు నష్టం
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మల్లికార్జున ఖర్గే

4

## పంచాయతీలకు ఇచ్చే నిధులు
# నీ అబ్బ సొమ్ము కాదు

- పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమే!
- సెమీ ఫైనల్ ఫైనల్ ఎన్నికలు ముందున్నయ్
- మహబూబాబాద్ సర్పంచ్‌ల సభలో కేటీఆర్

“ప్రజల గొంతుక అయిన జర్నలిస్టులను అరెస్టు చేయడం, నిర్బంధించడం కాంగ్రెస్ నిరంకుశత్వానికి నిదర్శనమని.. ప్రజాస్వామిక పరిరక్షణ అంటూ కాంగ్రెస్ ఇచ్చిన 7వ గ్యారంటీ ఇదేనా? అని కేటీఆర్ ప్రశ్నించారు.”

### జర్నలిస్టుల అరెస్ట్
# దారుణం



3

## డ్రగ్స్ కేసులో
## నిర్లక్ష్యం ఎందుకు?

- అకున్ సబర్వాల్‌ను తిరిగి నియమించండి
- మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌ను విచారించండి
- రాష్ట్ర ప్రభుత్వం తీరుపై బండి సంజయ్ ఆగ్రహం



3



3

## పరారీలో
## నటిరకుల్ ప్రీత్
## సోదరుడు అమన్




2

## ఐఏఎస్‌లకు
## కేంద్రం వార్నింగ్

**వివరాలు సమర్పించకపోతే చర్యలు**
**కేంద్ర, రాష్ట్ర సెక్రటరీలకు ఆదేశాలు**

# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన చలి



### పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు
### 31వరకు తీవ్రమైన చలి పరిస్థితులు
### అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

**హైదరాబాద్, డిసెంబరు 27:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత రోజు–రోజుకూ ప పెరు గుతోంది. రాత్రి ఉ ష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. దీంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. గత పదేళ్లలో ఎక్కువ రోజులు తీవ్రమైన చలి కమ్ముకున్నది ఈసారి శీతాకాలంలోనే అని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దాదాపు నెల రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా తక్కువగా నమోదవుతున్నాయి. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఆరేడు డిగ్రీలకు పడిపోతు న్నాయి. హైదరాబాద్‌లోనూ ఈసారి చలి తీవ్ర త చాలా ఎక్కువగా ఉంది. ఇంట్లో వెచ్చగా, బ యట చలిగా ఉంటే.. ఆ తర్వాత ఇంట్లో చలి వేస్తోంది, బయటికెళితే మాత్రం కాస్త ఉపశమ నం అనిపిస్తోంది. శీతల గాలులు, మన ఇళ్ల గోడలే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నా రు. ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి. దీనితో ఇళ్ల కాంక్రీటు గోడలు, శ్లాబులు రాత్రంతా చల్లబడి చలి పెరుగుతోంది. ఇళ్ల గోడలు, శ్లాబ్ నుంచి రోజంతా చల్లదనం వెలువడుతోంది.

మిగతా 2 లో



2

### పాక్‌తో అప్రమత్తంగా
## ఉండాల్సిందే

పాక్ సైనిక వ్యూహాలను తేలికగా తీసుకోరాదు
కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ వ్యాఖ్యలు



### మహిళా కమిషన్ విచారణకు
## నటుడు శివాజీ

తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన నటుడు
కావాలనే కొందరు దుష్ప్రచారంపై ఆగ్రహం

4



3

### సిద్దిపేట జిల్లాలో
## పులి సంచారం

అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

### నిజామాబాద్‌లో
## రెచ్చిపోయిన దోపిడీ దొంగల

- ఎటిఎంలను కట్ చేసి భారీగా నగదు దోపిడీ..
- రంగంలోకి దిగిన పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం

3

# ఉపాధి హామీ రద్దుతో పేదలకు నష్టం

- దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మల్లికార్జున ఖర్గే




**న్యూఢిల్లీ,డిసెంబరు27 :** దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు ఉపాధి కరువవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఖర్గే పలు కీలక అంశాలపై మాట్లాడారు. నరేగా రద్దును మహాత్మాగాంధీకి అవమానంగా, 'రైట్ టు వర్క్'పై మోదీ సర్కార్ క్రూర దాడిగా ఖర్గే అభివర్ణించారు. 'పేదల కడుపుపై తన్నిన మోదీ ప్రభుత్వం... పేదల కంటే కార్పొరేట్ల లాభాలే ముఖ్యం' అని ఖర్గే విమర్శించారు. జఖం హయాంలో అమలైన హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. 2006లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన ఈ పథకం గ్రామీణ భారత ముఖచిత్రాన్ని మార్చిందని, దళితులు, ఆదివాసీలు, మహిళలకు భరోసా ఇచ్చిందని, పేదరికం నుంచి బయటపడ్డ తరాన్ని సృష్టించిందని ఖర్గే చెప్పుకొచ్చారు. ఎలాంటి అధ్యయనం లేకుండా రద్దు చేశారని మండిపడ్డారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాల తరహాలోనేనని, రైతు ఉద్యమంలా దేశవ్యాప్త పోరాటం అవసరమని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఓఉఔఖీఇఉంపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సభ్యులకు ఖర్గే సూచించారు.కాంగ్రెస్ 'సంస్థా సృజన అభియాన్'ను కొనసాగిస్తామని ఖర్గే తెలిపారు. 500 జిల్లాల్లో జిల్లా అధ్యక్షుల నియామకం పూర్తయిందని, బూత్ స్థాయి వరకూ పార్టీని బలోపేతం

# గతేడాది కాలంలో నగరంలో తగ్గిన నేరాల సంఖ్య

- నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు
- న్యూ ఇయర్ వేడుకల్లో అప్రమత్తంగా ఉండాల్సిందే
- వార్షిక నివేదిక విడుదల సందర్భంగా కమిషనర్

హైదరాబాద్, డిసెంబరు27 : నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించామని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ అన్నారు. ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నట్లు తెలిపారు. తెలంగాణలో అడుగుపెట్టేందుకు ఇతర రాష్ట్రాల నేరగాళ్లు భయపడుతున్నారని చెప్పారు. 2025 వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస–్తున్నాం. ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయి. సైబర్ నేరాలు 8 శాతం, మహిళలపై నేరాలు 6 శాతం తగ్గాయి. పోక్సో కేసులు కూడా బాగా తగ్గాయి. గతేడాది అత్యాచార కేసులు 484 నమోదైతే ఈ ఏడాది 405 నమోదయ్యాయి. కిడ్నాప్ కేసులు గతేడాది 324 నమోదైతే ఈ ఏడాది 166 ÷ల్ అయ్యాయి. ప్రాపర్టీ వివాద కేసులు 64 శాతం మేర తగ్గాయి. నేరాల్లో శిక్షలు పడిన కేసుల సంఖ్య కూడా బాగా పెరిగింది. రోడ్డు ప్రమాదాల సంఖ్య 3,058 నుంచి 2,678కి తగ్గిందని వివరించారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సమర్థంగా పనిచేస్తోంది. నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించాం. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. మాదకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని టీమ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది జోనల్ వారీగా నార్కోటిక్ టీమ్‌లు ఏర్పాటు చేస్తాం. న్యూ ఇయర్ వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి. బహిరంగ వేడుకలు నిర్వహించాలని సూచిస్తున్నాం. మద్యం తాగిన వారు బయటకు రావొద్దని హెచ్చరిస్తున్నాం. కుటుంబ సభ్యులతో ఇళ్లలోనే వేడుకలు చేసుకుంటే మంచిది. రాష్ అండ్ డేంజరస్ డ్రైవింగ్ కట్టడికి మరిన్ని చర్యలు చేపడతాం అని సజ్జనార్ తెలిపారు. చట్టాన్ని ఎవరూ చేతిలోకి తీసుకోకూడదని.. చట్టాన్ని ఎవరు ఉపేక్షించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరించారు. హైదరాబాద్ పోలీసులు చాలా గట్టిగా యాక్షన్ తీసుకుంటారున్నారు. పెట్రోలింగ్ మెరుగుగా చేయడం, నిఘా పెంచడంతో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే గ్యాంగులు కూడా తెలంగాణలోకి రావాలంటే భయపడుతున్నారు.. నగరంలో ఎక్కడ దొంగతనం చేసిన పట్టు పడతామన్న భయం ఇతర రాష్ట్రాల్లో దొంగల్లో ఉంది.. అందుకే చాలామంది నేరస్తులు నగరానికి రావాలంటే భయపడుతున్నారు.. ఈ క్రమంలో కమిషనర్ సజ్జనార్ వార్షిక నివేదికను విడుదల చేశారు. హైదరాబాదులో నేరాల సంఖ్య 15శాతం తగ్గినట్లు వెల్లడించారు. మహిళల పై నేరాలు, ఫోక్సో కేసుల సంఖ్య పెరిగాయని తెలిపారు. ఈ ఏడాది 30,690 ఎఫ్ఐఆర్ లు నమోదు కాగా గతేడాది 35944 ఎఫ్ఐఆర్ లు నమోదు అయ్యాయని వెల్లడించారు. ఈ ఏడాది176 హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి.. 166 కిడ్నాప్ కేసులు 4536 చీటింగ్ కేసులు నమోదయ్యాయన్నారు. ఈ ఏడాది మహిళలపై జరిగిన నేరాలు ఆరు శాతం పెరిగాయి. అందులో 405 అత్యాచారం కేసులు, 119 కిడ్నాప్ కేసులు నమోదయ్యాయి. సైబర్ క్రైమ్ పై అవేర్‌నెస్ తీసుకురావడంతో చాలా వరకు కేసుల సంఖ్య తగ్గాయని సీపీ తెలిపారు. సోషల్ మీడియాలో అన్ని నేరాలపై అవేర్‌నెస్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము.. సైబర్ క్రైమ్ టీమ్ లు మెరుగ్గా పనిచేశారు.. ఈ ఏడాది 566 మంది సైబర్ నేరస్తులని



అరెస్టు చేశామన్నారు.ప్రతి మంగళవారం, శనివారం ప్రజల్లోకి వెళ్లి అవేర్‌నెస్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము.. హైదరాబాద్ వాసుల నుండి మంచి స్పందన ఉంది. అత్యాశకు హద్దు ఉండదు అందులో భాగంగానే కొంతమంది సైబర్ నేరస్తుల బారిన పడుతున్నారు.. డబ్బులు ఊరికే రావు అనేది ప్రజలందరూ గుర్తుంచు కోవాలి.. ఎవరు కూడా సైబర్ నేరస్తుల బారిన పడి బలి కావద్దు అని సూచించారు. 120 అకౌంట్లను సీజ్ చేసామన్నారు. డ్రగ్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం గోల్ పెట్టుకుంది. ఆ గోల్‌కు తగ్గట్టుగా హైదరాబాద్ పోలీసులు నార్కోటిక్స్ టాప్ ప్రయారిటీగా పెట్టుకొని పని చేస్తున్నాము.. అందుకోసమే చిన్న విందును ఏర్పాటు చేసి ఓడిసిపి ఆధ్వర్యంలో కొనసాగి–స్తున్నాము. ఈ ఏడాది 368 డ్రగ్స్ కేసులు నమోదు అయ్యాయి. ఆరున్నర కోట్ల రూపా–యల డ్రగ్స్ ని సీజ్ చేశామన్నారు. రాబోయే రోజుల్లో టీంల సంఖ్యను పెంచుతామని తెలిపారు. డ్రగ్స్ సప్లై చేసే నెట్‌వర్క్ నిషేధించేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాము. డ్రగ్స్ కు పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ఉక్కు పాదం మోపపోతున్నాము.. పట్టుకున్న వారికి తగిన శిక్ష పడేందుకు అవ–సరమైన చర్యలు చేపడుతున్నాను. రాబోయే రోజుల్లో ఎన్‌డీపీఎస్ వింగ్ ఏర్పాటు చేసి డీసీపీ స్థాయి అధికారిని పెట్టబోతున్నాము ఈ ఏడాది 4463 మందికి శిక్షపడేలాగా చేశామన్నారు. ట్రాఫిక్ మేనేజ్మెంట్ నగరవాసులకు పెద్ద సమస్యగా మారింది. ఈ ఏడాది రోడ్డు యాక్సిడెంట్ చాలావరకు తగ్గాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ పై చాలాకాలంగా అవేర్‌నెస్ చేస్తూ వస్తున్నాము. 49732 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి.. న్యూ ఇయర్ సందర్భంగా 126 ప్రత్యేక టీం లు పనిచేయబోతున్నాయని సజ్జనార్ వెల్లడించారు. న్యూ ఇయర్ రోజు తాగి వాహనాలు నడపొద్దని కోరుతున్నాము.. హైదరాబాద్ వాసులు పోలీసులకు అన్ని విధాలుగా సహకరిస్తున్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా సహకరించాలని సీపీ కోరారు.డేంజరస్ డ్రైవింగ్ పై 5518 మంది పై కేసు నమోదు చేసి చార్జిషీట్లు దాఖలు చేశా–ము.. రాబోయే రోజుల్లో మెరుగైన పోలీసింగ్ చేయడానికి కసరత్తు చేస్తున్నాము.. ఈ ఏడాది మాదిరిగానే 2026 ఏడాదిలో హైదరాబాద్ వాసులందరూ కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని కోరుతున్నాము.. రోడ్డు ఎ హెడ్ అని వచ్చే ఏడాదికి ప్రత్యేక కార్యాచరణ పెట్టుకున్నాము.. సైబర్ క్రైమ్ ద్వారా ఈ ఏడాది 251.14 కోట్లు కొల్లగొట్టారు.. 30 కోట్లు రికవరీ చేశాం.. హైదరాబాద్ లో ఆహార పదార్థాల కల్తీ ఎక్కువగా మారింది.. ఎక్కడ అసలైందో ఏది నకలీయో తెలియని పరిస్థితి చోటు చేసుకుంది ఇందుకోసం ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశాము.. తెలంగాణ పోలీస్ నెంబర్ వన్ పోలీసు, దేశంలోనే నెంబర్ వన్ పోలీస్ గా మంచి పేరుగాంచింది. ఆర్థిక సంబంధాలే మానవ సంబంధాలు కావు భార్యాభర్తలు ఇష్టముంటే ఒకరికొకరు కలిసి ఉండాలి లేదా విడిపోవాలి అంతేగాని ఒకరినొకరు చంపుకోవడం కరెక్ట్ కాదని సీపీ సజ్జనార్ తెలిపారు.

# నిజామాబాద్‌లో రెచ్చిపోయిన దోపిడీ దొంగలు

- ఎటిఎంలను కట్ చేసి భారీగా నగదు దోపిడీ..
- రంగంలోకి దిగిన పోలీసులు..దర్యాప్తు ముమ్మరం

**నిజామాబాద్,డిసెంబర్27 :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దోపిడి దొంగలు రెచ్చిపోయారు. ముఖాలకు మాస్కులు ధరించి, చేతులకు గ్లౌజులు పెట్టుకొని ఏటీఎంలు లూటీ చేశారు.శనివారం తెల్లవారు జామున కారులో వచ్చిన దుండగులు.. గ్యాస్ కట్టర్ల సహాయంతో ఏటీఎంలను కట్ చేసి అందులోని నగదు దోచుకుపోయారు. నగరంలోని ఆర్యనగర్, సాయినగర్ ఏటీఎంలలో భారీ చోరీ జరిగింది . ఏటీఎంలను గ్యాస్ కట్టర్‌తో తెరిచి దుండగులు నగదు లూటీ చేశారు. సాయినగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎంలో సుమారు రూ.9 లక్షలు చోరీ చేశారు. ఆర్యనగర్‌లోని డీసీబీ ఏటీఎంలో దాదాపు రూ.30 లక్షలు ఎత్తుకెళ్లారు. గ్యాస్ కట్టర్ వాడినప్పుడు మరికొంత నగదు మంటల్లో కాలిపోయింది. ఐదుగురు సభ్యుల ముఠా దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. సీసీ ఫుటేజీల ఆధారంగా కేసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ రాజేశ్ చంద్ర పరిశీలించారు. నిజామాబాద్ టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్రా బ్రాంచ్‌కు సంబంధించిన డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏటీఎంలోకి ప్రవేశించిన దుండగులు గ్యాస్ కట్టర్ సహాయంతో మెషిన్ ను కట్ చేసి సుమారు రూ. 25 లక్షలు దోచుకున్నారు. అలాగే నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద గల ఎస్‌బీఐ ఏటీఎంలోనూ చోరీకి పాల్పడ్డారు. ముందుగా ఏటీఎం సెంటర్‌లో ఉన్న సీసీ కెమెరాలపై స్ప్రే చేసి రికార్డు కాకుండా జాగ్రత్త పడ్డ దుండగులు.. దాదాపు 10 లక్షల వరకు దోచుకుపోయినట్లు తెలిసింది. ఈ రెండు ఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ, ఇంచార్జి సీపీ ఎం.రాజేశ్ చంద్ర పరిశీలించారు. చోరీ జరిగిన తీరును పరిశీలించిన అనంతరం.. రెండు బ్యాంకుల మేనేజర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దోపిడీ జరిగిన ఏటీఎం లోపలి, పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజీని సేకరించి, విశ్లేషించాలని ఇంచార్జి సీపీ ఆదేశించారు. అలాగే క్లూస్ టీమ్, సాంకేతిక నిపుణులు, స్థానిక పోలీసు బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు. ఏటీఎంల దోపిడీతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం నిఘా కట్టుదిట్టం చేశారు. జిల్లాలోకి వచ్చే, పోయే పాయింట్లలో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు.

# అన్‌లైన్ గేమ్స్ బారిన మరో యువకుడు బలి

డబ్బులు పోగొట్టుకోవడంతో ఆత్మహత్య

**మేడ్చల్, డిసెంబరు27 :** జిల్లాలోని సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువ కుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటుపడ్డ రవీందర్ (24) అనే యువకుడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసైన రవీందర్ అందులో పెట్టుబడి పెట్టి మోసపోయాడు. దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. తన మరణానికి ఎవరూ బాధ్యులు కారంటూ వీడియో రికార్డ్ చేశాడు. ఆపై రవీంద్ తన గదిలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని రవీందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా.. గత కొద్దిరోజులుగా రవీందర్ ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ ఆర్థికంగా నష్టపోయాడు. నష్టాలు పూరించేందుకు స్నేహితులు, తెలిసిన వారి వద్ద నుంచి భారీగా నగదును అప్పుగా తీసుకుని మరోసారి ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లో పెట్టుబడులు పెట్టాడు. అయితే ఎంత పెట్టుబడి పెట్టినా అతడికి లాభాలు రాకపోగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాడు. ఈ క్రమంలోనే సూసైడ్‌కు పాల్పడినట్లు తెలుస్తోంది. ఆత్మహత్యకు ముందు రవీందర్ ఓ సెల్ఫీ వీడియోను విడుదల చేశాడు. ఆన్‌లైన్ గేమ్స్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయానని వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నానని, తనలా ఇంకెవరూ మోసపోవద్దంటూ స్నేహితులను కోరాడు. తన చావుకు ఎవరూ బాధ్యులు కాదంటూ వీడియో రికార్డ్ చేసిన అనంతరం గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రవీందర్ ఆర్థిక సమస్యలతో ఎక్కడెక్కడ అప్పులు చేశాడు, ఎంత మేరకు నష్టపోయాడు, సూసైడ్‌కు పూర్తి కారణాలు ఏంటి అనేదానిపై సూరారం పోలీసులు ఆరా తీస్తున్నారు.

# కారును ఢీకొన్న లారీ

ప్రమాదంలో భార్యాభర్తలు మృతి

జగిత్యాల, డిసెంబరు27 : జగిత్యాల జిల్లా మెట్‌పల్లి–కోరుట్ల జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెద్ద గుండు ప్రాంతంలో కారు, లారీ ఢీకొన్న ఘటనలో భార్యాభర్తలు మృతిచెందగా, వారి కుమార్తె తీవ్రంగా గాయపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం మంథని గ్రామానికి చెందిన కోటగిరి మోహన్, అతని భార్య లావణ్య, కుమార్తె కీర్తితో కలిసి జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి కారులో వెళ్లారు. దర్శనానంతరం తిరిగి వెళుతుండగా.. పెద్దగుండు ప్రాంతంలో వీరు ప్రయాణిస్తున్న కారు, లారీ పరస్పరం ఢీ కొన్నాయి. ఈ ఘటనలో భార్యాభర్తలు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు తీవ్రంగా గాయపడిన కీర్తిని చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# టిప్పర్‌ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

**సంగారెడ్డి, డిసెంబరు27 :** సంగారెడ్డి జిల్లాలో ఆర్టీసీ బస్సుకు ఘోర ప్రమాదం తప్పింది. కంది వద్ద జాతీయరహదారిపై ఆగి ఉన్న టిప్పర్‌ను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో 22 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. మెదక్ నుంచి పటాన్‌చెరుకు ఆర్టీసీ బస్సు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 60 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. అరగంట ముందే శివంపేట వద్ద ఓ స్కూటీని ఢీ కొట్టినట్లు చెబుతున్నారు. క్షతగాత్రులను సంగారెడ్డి జిల్లా ప్రభుత్వఆస్పత్రికి తరలించారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన చలి



మొదటి పేజీ తరువాయి..

దీనితో ఇంట్లో చలివేస్తోంది. పై అంతస్తు, ఆపైన ఉండే వారికి శీతలగాలుల ప్రభావంతో మరింత ఎక్కువగా చలి ఉంటోంది. మరోవైపు ఆకాశంలో మేఘాలు లేకపోవడంతో, గాలిలో తేమశాతం తక్కువగా ఉంటుండటంతో సూర్యకిరణాలు నేరుగా దూసుకొస్తున్నాయి. సూర్యాస్తమయం వరకు ఈ ప్రభావం ఉంటోంది. తర్వాత మళ్లీ బయట చలిపెరుగుతోంది. ఇళ్లలో వెచ్చగా ఉంటోంది. హెచ్‌సీయూ, పటాన్‌చెరు, గచ్చిబౌలి, రాజేంద్రనగర్ వంటి శివారు ప్రాంతాల్లో 6–8 డిగ్రీల మధ్య కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.తెలంగాణలో జనవరి రెండో వారం నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు 13 డిగ్రీలు, ఆపైన నమోదవుతాయని వాతావరణ వివరాలు, ముందస్తు అంచనాలు అందించే 'స్కైమెట్ ' వెబ్‌సైట్ అంచనా వేసింది. మరో వాతావరణ వెబ్‌సైట్ ఆక్యువెదర్.. జనవరి తొలివారం తర్వాత చలి నుంచి ఉపశమనం ఉంటుందని, నెలాఖరుకల్లా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 18–19 మధ్యకు చేరుతాయని పేర్కొంది. ఈనెల 31వరకు తీవ్రమైన చలి పరిస్థితులు కొనసాగుతాయని.. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరో 3–4 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ నిపుణులంతా చెబుతున్నారు. సాధారణంగా 12 డిగ్రీలకుపైన ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు కాంక్రీటు గోడలు, శ్లాబులు ఆ చల్లదనానికి పెద్దగా ప్రభావితం కావు. అంతకన్నా ఎంత తగ్గుతూ పోతే.. అంతగా చల్లబడి, 'ప్రభావం అంతగా పెరుగుతుంది. రాత్రి ఉష్ణోగ్రతలు 8, 9 డిగ్రీలకు తగ్గిపోతే... గోడలు, శ్లాబు నుంచి తర్వాతి రోజంతా చల్లదనం వెలువడుతూనే ఉంటుంది. దానితో బయటికంటే ఇంట్లో చలి ఎక్కువగా ఉంటుంది. ఈ ఏడాది వానలు ఎక్కువగా కురవడం, ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి. గత పదేళ్లలో అతి తక్కువ కనిష్ఠ ఉష్ణోగ్రతలు, ఎక్కువ రోజులు కొనసాగడం ఈసారే చూస్తున్నాం. మరో 10 రోజుల వరకు చలి తీవ్రత కొనసాగే అవకాశం ఉంది. సంక్రాంతి తర్వాత రాత్రిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతల మధ్య వ్యత్యాసం 15 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటోంది.

# దళితుల భూమిని దౌర్జన్యంగా లాక్కుంటారా

దుందిబీ నదిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల ఇసుకదోపిడీ

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**నాగర్ కర్నూల్ ,డిసెంబరు 27:** మెడికల్ కాలేజీకి 40 ఎకరాల దళితుల భూములను దౌర్జన్యంగా లాక్కున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లకు అడ్వాన్స్‌డ్ కల్చర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకువచ్చారని ఆక్షేపించారు. దుందిబీ నదిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటాపోటీగా ఇసుక దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిది డైవర్షన్, కరప్షన్ పాలన అని విమర్శలు చేశారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లాలోజాగృతి జనం బాటలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. అభివృద్ధి అవకాశాలు అందరికీ సమానంగా రావాలని సూచించారు. సామాజిక తెలంగాణ సాధనకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని పరుగులు పెట్టించినట్లుగా పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. నల్ల మట్టి తీసేందుకు రైతుల వద్ద తీసుకున్న900 ఎకరాల భూమిని వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో డిండి ప్రాజెక్ట్‌కి నీటిని తరలించలేదని.. ప్రభుత్వం మారిన కూడా ఇంకా సర్వేలే జరుగుతున్నాయని కవిత విమర్శించారు.

# పాక్‌తో అప్రమత్తంగా ఉండాల్సిందే

- పాక్ సైనిక వ్యూహాలను తేలికగా తీసుకోరాదు
- కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 27:** కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ తరవాత మరింత అప్ర మత్తంగా ఉండాల్సిన అవసరం వచ్చిందన్నారు. పాక్ ను తక్కువ అంచనా వేయకుండా అప్రమత్తంగా ఉండాలని, అలాగే దానిని నమ్మడానికి లేదన్నారు. పాకిస్థాన్‌లో మారుతున్న సైనిక వ్యూహాలు, అభివృద్ధి చెందుతున్న హైపర్ సోనిక్ క్షిపణి వ్యవస్థలను.. భారత్ తేలిగ్గా తీసుకోకూడదని హెచ్చరించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడు తూ థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో ఉన్న గత అనుభ వాల నుంచి భారత్ చాలా నేర్చుకున్నందున ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు పూర్తి సిద్ధంగా ఉండాలన్నారు. డ్రోన్లు, రాకెట్లు, క్షిపణుల తర్వాత హైపర్‌సోనిక్ సాంకేతికతపై పాక్ దృష్టిసారించిందన్నారు. ఇది భారత్ తేలికగా తీసుకునే విషయం కాద న్నారు. పాక్‌లో ప్రజాస్వామ్యం నామమాత్రంగానే ఉందని.. ఇప్పటికీ సైనిక ఆధిపత్యమే కొనసాగుతుందన్నారు. ఆర్థికంగా దుర్భర పరిస్థితిలో ఉన్న ఆ దేశం.. విదేశాల నుంచి అందే సా యంపైనే ఆధారపడుతుందని థరూర్ అన్నారు. ఇక, బంగ్లాదేశ్ దాని సొంత సమస్యలతో సతమతమవుతోందన్నారు. పాక్‌తో రక్షణ ఒప్పందానికి బంగ్లా చేస్తున్న చర్చల గురించి ప్రస్తావిస్తూ.. భారత్ మాకు శత్రువు అనే అభిప్రాయాన్ని కల్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పొరుగు దేశాల్లో పెరుగుతున్న భారత వ్యతి రేకతపై ఆయన మాట్లాడుతూ.. బంగ్లాలో స్థిరమైన, శాంతియుత వాతావరణం మనకు చాలా కీలకమన్నారు. ఈశాన్య రాష్ట్రాలను భారత్ నుంచి విడదీస్తామంటూ వస్తోన్న హెచ్చరికలపై ఆందోళన వ్యక్తం చేశారు.

# డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

- అకున్ సబర్వాల్‌ను తిరిగి నియమించండి
- మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌ను విచారించండి
- రాష్ట్రం తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం



హైదరాబాద్, డిసెంబరు27 : రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పండుగలు, నూతన సంవత్సర వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితమవుతున్నారని ఆక్షేపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈమేరకు డ్రగ్స్ కేసులపై బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగల అప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు విచారణ ఏమైంది..? అని నిలదీశారు. అనేకమంది సెలబ్రిటీల పేర్లు బయటకు వచ్చాయి కదా..? ఏం చేశారని ప్రశ్నించారు. తమతోపాటు కేసీఆర్ కుటుంబ సభ్యులు కూడా డ్రగ్స్ తీసుకున్నారని.. గతంలో నిందితులు వాంగ్మూలం ఇచ్చారు కదా అని గుర్తుచేశారు. శనివారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు బండి సంజయ్. నిందితుల వాంగ్మూలం ఆడియో, వీడియో రికార్డు చేశారని తెలిపారు. తమ కుటుంబ సభ్యుల భవిష్యత్ నాశనమవుతుందనే భయంతోనే.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఈ కేసు నీరుగార్చారని ఆరోపించారు. అకున్ సబర్వాల్‌ను డ్రగ్స్ కేసు నుంచి ఎందుకు తప్పించారని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, వీడియో స్టేట్‌మెంట్స్‌ను నాటి సీఎస్ సోమేశ్‌కుమార్ స్వాధీనం చేసుకున్నారని ప్రస్తావించారు. గతంలో సేకరించిన ఆధారాలు ఏమయ్యాయని నిలదీశారు. ఈ విషయంలో సోమేశ్ కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని అన్నారు. డ్రగ్స్ కేసులో ఈగల్ టీమ్ లీగల్‌గా విధులు నిర్వహిస్తోందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈగల్ టీమ్‌లో కొంతమంది డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని ఆరోపణలు చేశారు. అకున్ సబర్వాల్‌కి తిరిగి డ్రగ్స్ కేసు బాధ్యతలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తులు, సినీ ప్రముఖులు ఉన్నారు. పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే.. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదిక, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్ మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీమ్‌కు అప్పగించలేదు.. వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈగల్ టీమ్ వెంటనే రంగంలోకి దిగి సోమేశ్ కుమార్‌ను విచారించాలని అన్నారు. ఈగల్ టీమ్‌లో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, ఒకరిద్దరు మాత్రం డ్రగ్స్ పెడ్లర్లతో రాజీపడుతున్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలంటే.. అకున్ సబర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు తిరిగి 'డ్రగ్స్ కేసు' విచారణ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు.

# ఇష్టానుసారంగా జిహెచ్ఎంసి డిలిమిటేషన్


- రాజకీయ పార్టీల అభిప్రాయాలకు విలువలేదా
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తలసాని శ్రీనివాసయాదవ్

**హైదరాబాద్, డిసెంబరు27 :** జిహెచ్ఎంసిలో డీ లిమిటేషన్ పేరుతో ప్రభుత్వం, అధికారులు ఇష్టానుసారంగా డివిజన్లు ఏర్పాటు చేశారని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోవడం బాధాకర మన్నారు. దీనిపై కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా, కౌన్సిల్ సమావేశాల్లో అభ్యంతరాలు తెలిపినా పట్టించుకోలేదని విమర్శించారు. హడావుడిగా డివిజన్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో ఎవరికి అర్థం కావడం లేదన్నారు. ఇకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాటతీరు మార్చుకోవాలని, స్థాయికి తగినట్లు హుందాగా వ్యవహరించాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హితవు పలికారు. శనివారం సికింద్రాబాద్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో 19 మంది లబ్ధిదారులకు షాదీముబారక్ (15), కళ్యాణ లక్ష్మి (4) ఆర్థిక సాయం చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఆచరణ సాధ్యం కాని అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకుండా వాటిని ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్లు ఎప్పుడు నిర్మిస్తారని పేదలు అడుగుతున్నారని వీటికి సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్లు టి.మహేశ్వరి, దీపికా, తహసీల్దార్ పాండు నాయక్, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు పాల్గొన్నారు.



# పరారీలో నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్

హైదరాబాద్, డిసెంబరు27 : మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. మాసాబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసులో ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్ పరారీలో ఉన్నాడు. అతడి కోసం ఈగల్ టీమ్, పోలీసులు గాలిస్తున్నారు. ఈ కేసులో ఈ నెల 17న ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శనిక్ సింఘ్విని అరెస్టు చేశారు. వారిని విచారించగా అమన్‌ప్రీత్ పేరు బయటకు వచ్చింది. ఈ ఇద్దరు వ్యాపారుల నుంచి అతడు డ్రగ్స్ కొన్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఇద్దరు వ్యాపారుల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ స్వాధీనం చేసుకుంది. గతేడాది కూడా అమన్‌ప్రీత్ సైబరాబాద్ పోలీసులకు పట్టుబడ్డాడు. మరోవైపు నితిన్ సింఘానియా, శనిక్ సింఘ్వికి మరో నలుగురు వ్యక్తులు డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈకేసులో నిందితుడు ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ పరారీలో ఉన్నాడు. హీరోయిన్ సోదరుడి కోసం ఈగల్ టీం, మాసబ్ ట్యాంక్ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శనిక్ సింఘ్విల అరెస్టుతో నటి సోదరుడు పేరు బయటకు వచ్చిన విషయం తెలిసిందే. పట్టుబడ్డ ఇద్దరు వ్యాపారులకు నలుగురు రెగ్యులర్ కస్టమర్లు సప్లై చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు వ్యాపారవేత్తల నుంచి నటి సోదరుడు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు బయటపడింది. వ్యాపారవేత్తల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే టాలీవుడ్, బాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉన్న ప్రముఖ నటి సోదరుడి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. కాగా.. న్యూఇయర్ వేడుకల సందర్భంగా ఈగల్ టీం హైదరాబాద్ వ్యాప్తంగా దృష్టి సారించింది. డ్రగ్స్ నివారణకు ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఇటీవల డిసెంబర్ 19న మాసబ్ ట్యాంక్ వద్ద ట్రూప్‌బజార్‌కు చెందిన ఇద్దరు వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు తరచుగా డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అతని కోసం పోలీసులు వెతుకుతున్నారు. కాగా.. గత సంవత్సరం కూడా డ్రగ్స్ కేసులో సైబరాబాద్ పోలీసులకు నటి సోదరుడు పట్టుబడిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా మరోసారి డ్రగ్స్ వ్యవహారంలో ఇరుక్కోవడం సంచలనంగా మారింది.



# తండ్రి అనారోగ్యంతో అప్పులపాలు


## తల్లిదండ్రులను చంపి కుమారుల ఆత్మహత్య

**ముంబై, డిసెంబరు 27:** ఇద్దరు కొడుకులు కలసి నిద్రిస్తున్న తల్లిదండ్రులను హత్య చేశారు. ఆ తర్వాత రైలు ముందు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. తండ్రి అనారోగ్యం వల్ల అప్పులపాలు కావడంతో వారిద్దరూ ఇలా చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. డిసెంబర్ 25న జవాలా మురార్ గ్రామానికి చెందిన 51 ఏళ్ల రమేష్ సోనాజీ లాఖే, 45 ఏళ్ల భార్య రాధాబాయి వారి ఇంట్లో మంచంపై మరణించడాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు ఆ ఇంటికి చేరుకున్నారు. దంపతుల మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిద్రిస్తున్న ఆ భార్యాభర్తలను గొంతునొక్కి చంపినట్లు పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో తేలింది. కాగా, అదే రోజున ఆ గ్రామానికి కొంత దూరంలోని రైలు పట్టాలపై ఆ దంపతుల కుమారులులైన 25 ఏళ్ల ఉమేష్, 23 ఏళ్ల బజరంగ్ మృతదేహాలు కనిపించాయి. దీంతో వారిద్దరి మృతదేహాలను కూడా పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అన్నాదమ్ములు రైలు ముందు దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. మరోవైపు ఒకే రోజు ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వేర్వేరుగా మరణించిన ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేశారు. స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. పక్షవాతంతో మంచానికి పరిమితమైన రమేష్ చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఆయనకు చికిత్స కోసం ఆ కుటుంబం అప్పులపాలైనట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఆర్థిక బాధలు తట్టుకోలేక ఇద్దరు కుమారులు తమ తల్లిదండ్రులను చంపి ఆ తర్వాత రైలు ముందు దూకి ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు గ్రహించారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. ఈ సంఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# వెచ్చదనం కోసం ఇంట్లో నిప్పుల కుంపటి

## అర్ధరాత్రి వేళ విష వాయువులకు ముగ్గురు మృతి

**పాట్నా, డిసెంబరు 27:** చలికాలం నేపథ్యంలో గదిలో వెచ్చదనం కోసం మంట రాజేసి ఒక కుటుంబం నిద్రించింది. విష వాయువులు వెలువడంతో ఒక వృద్ధురాలు, ముగ్గురు పిల్లలు మరణించారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నది. బీహార్‌లోని చాప్రా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చాప్రాకు చెందిన ఒక కుటుంబం గురువారం రాత్రి వేళ గదిలో వెచ్చదనం కోసం బొగ్గుల కుంపటి వెలిగించారు. తలుపులు, కిటికీలు మూసేశారు. ఎనిమిది మంది కుటుంబ సభ్యులు ఆ గదిలో నిద్రించారు. కాగా, బొగ్గుల కుంపటి మండటంతో ఆ గదిలో ఆక్సిజన్ స్థాయిలు పడిపోయాయి. విషపూరిత కార్బన్ మోనాక్సైడ్ పేరుకుపోయింది. దీంతో ఆ గదిలో నిద్రించిన ఎనిమిది మంది స్పృహ కోల్పోయారు. శుక్రవారం తెల్లవారుజామున కింది అంతస్తులో నివసించే బంధువులు పైకి వెళ్లి చూశారు. ఆ గదిలో ఉన్న వారి పరిస్థితి చూసి ఆందోళన చెందారు. మరోవైపు వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. మూడేళ్ల తేజాంష్ కుమార్, ఏడు నెలల గుడియా కుమారి, ఆదియా కుమారి, 70 ఏళ్ల కమలావతి దేవి అప్పటికే



మరణినంచినట్లు డాక్టర్లు నిర్ధారించారు. 25 ఏళ్ల ఆర్య కుమారి, 24 ఏళ్ల ఆర్య సింగ్, 25 ఏళ్ల అనిషా, 35 ఏళ్ల అమిత్ అలియాస్ సోనుకు ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు.కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకున్నారు. ఆ తర్వాత బొగ్గుల కుంపటి ఉంచిన గదిని పరిశీలించారు. ఫోరెన్సిక్ బృందాన్ని పంపి ఆధారాలు సేకరించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. మరోవైపు శీతాకాలంలో మూసి ఉన్న బెడ్ రూముల్లో బ్రజియర్లు, హీటర్లు, బ్లోయర్‌లను ఉపయోగించవద్దని ఆ జిల్లా అధికారులు సూచించారు. నిద్రించే గదిలో సరైన వెంటిలేషన్ ఉండేలా చూసుకోవాలని కోరారు. తద్వారా ఇలాంటి ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో పులి సంచారం

## అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

**సిద్దిపేట, డిసెంబరు27 :** సిద్ధిపేట జిల్లాలో పులి సంచారంతో జనం బిక్కుబిక్కుమంటున్నారు. మిరుదొడ్డి మండలం అందె, కొండాపూర్, తొగుట మండలం వరదరాజుపల్లి, గోవర్ధనగిరి ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్టు అటవీ అధికారులు గుర్తించారు. పాద ముద్రల ఆధారంగా పులి సంచారాన్ని గమనించిన అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పులి సంచరిస్తున్న విషయం తెలియగానే ఈ ఊళ్లకు పక్కనే ఉన్న గోవర్ధనగిరి, ముత్యంపేట్, మిరుదొడ్డి మండలం అందె, కొండాపూర్ గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పులి సంచరిస్తున్న ప్రాంతాల ప్రజలకు పులి సంచారంపైన ఫారెస్ట్ అధికారి సందీప్ కుమార్ మాట్లాడుతూ.. నిన్న ఇక్కడ పులి కాలి ముద్రలు కనిపిస్తున్నాయని సమాచారం వచ్చిందని.. దీంతో సిద్దిపేట రెంజ్ సిబ్బంది, మా సిబ్బంది అనుమానస్పదమైన స్థలాన్ని వెతకడం జరిగింది. ఇది మన వరదరాజుపల్లి శివారులో ఒక పోలంలో అనుమానస్పదంగా పాదముద్రలు కనిపించాయి. నిన్న రాత్రి నుండి దర్యాప్తు చేయడం జరిగిందని.. దాని కదలికలు ఇక్కడే కనిపించాయని.. మేము మూడు టీంలుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయడం జరిగిందన్నారు. ఇక్కడి నుంచి సిద్దిపేట మండలం తోర్నాల గ్రామం దిక్కు పోయినట్టు ఉందని అక్కడ కుడా పాద ముద్రలు కనిపిస్తున్నాయని తెలిపారు. పులితో అందరూ జాగ్రత్తగా ఉండాలని రైతులు పొలాల కాడికి వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని తమ జీవాలను సాయంకాలం తమవెంటే ఇంటికి తీసుకరావాలని ఆయన చెప్పారు.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

ఏడాది తరవాత పోలీసుల ఛార్జ్‌షీటు

23మందిపై అభియోగాలు..ఎ11గా నటుడు అల్లు అర్జున్

**హైదరాబాద్, డిసెంబర్27:** సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఏడాది తరవాత ఛార్జిషీట్ దాఖటు చేసి, మొత్తం 23 మందిపై అభియోగాలు మోపారు. ఛార్జిషీట్‌లో ఏ-11గా సినీ నటుడు అల్లు అర్జున్ పేరు చేర్చారు. 2024 డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల సమయంలో పుష్ప-2 బెనిఫిట్ షో కోసం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్దకు వచ్చిన చిత్ర కథానాయకుడు అల్లు అర్జున్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయడంతో రేవతి(35) అనే మహిళతోపాటు ఆమె కుమారుడు శ్రీతేజ(9) కింద పడిపోయి జనం కాళ్ల మధ్య నలిగిపోయారు. ఇద్దరూ తీవ్ర గాయాలతో స్పృహ తప్పారు. వెంటనే పోలీసులు వారిని పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. హుటాహుటిన ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తల్లి మృతిచెందారు. కుమారుడి పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్‌కు తరలించారు. పుష్ప-2 సినిమా చూసేందుకు మొత్తం నలుగురు కుటుంబ సభ్యులు రాగా... తల్లి కుమారుడు తొక్కిసలాటలో చిక్కుకున్నారు. వారిలో తల్లి మృత్యువాతపడటం విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

# భారీగా పెరిగిన బంగారం ధరలు

రెండున్నర లక్షలకు చేరిన కిలో వెండి




**హైదరాబాద్,డిసెంబర్27 :** వెండి, బంగారం ధరలు మరోమారు భారీగా పెరిగాయి. వరుసగా రోజూ వేలల్లో పెరుగూత పోతున్నాయి. తాజాగా కిలో వెండి ధర రూ.2.50 లక్షలకు చేరింది. నెల రోజుల్లోనే దాదాపు రూ.80 వేలు పెరగడం గమనార్హం. 10 గ్రాముల బంగారం 24 క్యారెట్ల ధర రూ. 1.43 లక్షలు, 22 క్యారెట్ల ధర రూ.1.31 లక్షలుగా ఉంది. అమెరికాలో ద్రవ్యోల్బణం అంచనాల కంటే తగ్గిన నేపథ్యంలో, తదుపరి సమీక్షలోనూ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధిస్తుందనే అంచనాలు పెరిగాయి. ఆర్థిక అనిశ్చితులు తొలగకపోవడంతో, సుస్థిరమనే భావనతో విలువైన బంగారం, వెండి పైకి పెట్టుబడులు తరలివస్తూనే ఉన్నాయి. గిరాకీకి తగ్గట్లు వెండి సరఫరా లేదని, అందువల్ల ధరలు పెరుగుతాయనే అంచనాలను దృష్టిలోపెట్టుకొని ఎక్కువమంది వెండిపై పెట్టుబడులు పెడుతున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక ఈ ఏడాది ఇప్పటికే పుత్తడి ధర దాదాపు 70 శాతానికి పైగా ఎగబాకింది. 1979 తర్వాత ఇదే అతిపెద్ద వార్షిక లాభమని నిపుణులు చెబుతున్నారు. 2026 ప్రారంభంలోనూ ఈ లోహాల ధరల పరుగు కొనసాగొచ్చని అంచనా వేశారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు ఈ పెరుగుదలకు కారణమవుతున్నాయి.

# రాజీనామా చేసినా విజయం నాదే..

దానం నాగేందర్ ఆసక్తికర కామెంట్



**హైదరాబాద్,డిసెంబరు27 :** రాజీనామా అంశం, ఉపఎన్నికల్లో పోటీ చేయడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను పోటీ చేయాల్సి వస్తే మళ్లీ విజయం తనదేనని ధీమా వ్యక్తం చేశారు. హిమాయత్‌నగర్ డివిజన్ కార్యకర్తలతో ఆయన సమావేశమై మాట్లా డారు. రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లేందుకు తనకు ధైర్యం ఉందని.. అది కార్యకర్తల ద్వారా వచ్చిందని చెప్పారు. కార్యకర్తల అండతోనే ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినట్లు చెప్పారు. ఉపఎన్నిక వస్తే మళ్లీ గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. సీఎం పదవికి గౌరవం ఇవ్వడం మరిచింది బీఆర్ఎస్ నేతలే అని విమర్శించారు. ముఖ్యమంత్రిని ఏకవచనంతో అగౌరవంగా మాట్లాడింది ఆ పార్టీ వాళ్లేనని మండిపడ్డారు. విమర్శలు చేస్తే.. ప్రతివిమర్శలూ ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## జర్నలిస్టుల అక్రమ అరెస్టులు ఆపాలి

### వారిని వెంటనే విడుదల చేయాలి: హరీశ్ రావు



హైదరాబాద్, డిసెంబరు27 :రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశా-ారు. డెస్క్ జర్నలిస్ట్ల న్యాయమైన పోరాటానికి తమ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. 'జీవో 252 సవరణను డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్న జర్నలిస్ట్లను అక్రమ అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాం. స్తున్నాం. జర్నలిస్టులకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 26,000 అక్రిడిటేషన్ కార్డు లు ఇచ్చారు. రిపోర్టింగ్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు అనే బేధం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారు కేసీఆర్. కానీ, రేవంత్ రెడ్డి అక్రిడిటేషన్ కార్డులను 10 వేలకు తగ్గిస్తామని చెప్పడం దుర్మార్గం. డెస్క్ జర్నలిస్ట్లకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. సోషల్ మీడియా, యూట్యూబ్ జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పోల్చడం దారుణం. జర్నలిస్టుల పోరాటానికి బీఆర్ఎస్ పూర్తిగా మద్దతు తెలుపుతుంది. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో జర్నలిస్టుల తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం' అని ఎమ్మెల్యే వెల్లడించారు.

## బంగ్లాదేశ హిందువులను రక్షించాలి

### ప్రతి ఒక్కరూ ఇందుకోసం గళమెత్తాలి

### బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



అమరావతి, డిసెంబరు27: బంగ్లాదేశ్లో హిందువులకు రక్షణ కల్పించాలని బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కోరారు. బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దారుణాలపై ప్రతి ఒక్కరూ స్పందించాలన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడిన మాధవ్.. బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దురాగతాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి రాజకీయ పార్టీ బంగ్లాదేశ్లో జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనించి.. పొరుగు దేశంలో హిందువుల రక్షణ కోసం గళం విప్పాలని కోరారు. బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న మూక దాడులను, హత్యలను సినీ ప్రముఖులు ఖండిస్తున్నారని మాధవ్ పేర్కొన్నారు. హీరోయిన్లు జాన్వీపూర్, కాజల్ అగర్వాల్, సీనియర్ నటి, మాజీ ఎంపీ జయప్రద చేసిన పోస్టులు కొంత ఊరట నిస్తున్నాయన్నారు. భారత విదేశాంగశాఖ బంగ్లాదేశ్పై ఘాటు గానే స్పందించిందన్నారు. బంగ్లాదేశ్లో హిందువులకు రక్షణ కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు మాధవ్.

## నకిలీ గాంధీల మాటలు ఎవరూ నమ్మరు

### బంగ్లా హిందువుల ఊచకోతపై కాంగ్రెస్ ఎందుకు మాట్లాడదు

### మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు విమర్శలు



హైదరాబాద్, డిసెంబరు27 : దేశంలో నకిలీ గాంధీల మాటలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గాంధీ పేరు లేకుంటే నకిలీ గాంధీలకు మనుగడ ఉండదని భయపడుతున్నారని విమర్శించారు. మహాత్మాగాంధీపై సోనియాగాంధీ కుటుంబానికి చిత్తశుద్ధి ఉంటే వారి హయంలో గాంధీ పేరుతో ప్రవేశ పెట్టిన పథకాల శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 150 పథకాల్లో రెండు, మూడు పథకాలు మాత్రమే కాంగ్రెస్ గాంధీ పేరు పెట్టిందని ఆరోపించారు. బంగ్లాదేశ్లో హిందువులపై జరిగే హింసపై కాంగ్రెస్ కనీసం ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు రఘునందన్ రావు. 'తండ్రి ఈవీఎంలు ప్రవేశపెడితే కొడుకు దాన్ని వ్యతిరేకిస్తాడు. మీరు గెలిస్తే ఈవీఎంలు పని చేస్తున్నట్లా.. మేము గెలిస్తే పని చేయనట్లా?. ఇదెక్కడి సంస్కృతి ? రాహుల్ గాంధీకి తండ్రి అంటే గౌరవం, విశ్వాసం లేదు. ముక్కలైన కాంగ్రెస్.. దేశాన్ని ముక్కలుగా చేయాలని చూస్తోంది. గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు , కంప్యూటర్ ఆపరేటర్లకు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఇంకెవరికి పైసలు ఇవ్వదు. రేవంత్రెడ్డి ప్రభుత్వం నుంచి పంచాయతీలకు రూపాయి అందడం లేదు. లోకల్ అడ్మినిస్ట్రేషన్ అనే పదానికి అర్థం లేకుండా కాంగ్రెస్ చేసింది. గతంలో కాంగ్రెస్ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చింది. మల్లికార్జున ఖర్గే ముందు.. మీ సొంత రాష్ట్రంలో పంచాయతీ చూసుకోండి. అక్కడ రేపు ఎన్నికలు వస్తే ఏమవుతుందో అది చూసుకోండి' అని రఘునందన్ రావు విమర్శించారు.

## మహిళా కమిషన్ విచారణకు నటుడు శివాజీ

హైదరాబాద్, డిసెంబరు27 : నటుడు శివాజీ బుద్ధభవన్లో మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. హీరోయిన్స్ను ఉద్దేశించి శివాజీ చేసిన అభ్యంతర వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ అంశాన్ని స-ుమోటోగా స్వీకరించిన మహిళా కమిషన్ వివరణ ఇవ్వాలని శివాజీకి నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో విచారణకు హాజరైన శివాజీ.. ఆ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. శివాజీ స్టేట్మెంట్ను మహిళా కమిషన్ రికార్డ్ చేసుకుంది. ఇప్పటికే ఈ అంశంపై సోషల్ మీడియా వేదికగా శివాజీ క్షమాపణలు చెప్పారు. అనుకోకుండా మాటలు దొర్లాయని మహిళా కమిషన్ ముందు శివాజీ స్టేట్మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామని నటుడు చెప్పినట్లు సమాచారం. కాగా.. ఇటీవల దండోరా చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్లో హీరోయిన్ల వస్త్రధారణను ఉద్దేశించి నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. దానిపై సోషల్ మీడియాలో స్పందించిన శివాజీ.. తాను అన్న మాటలను వెనక్కి తీసుకుంటున్నాను.. క్షమించాలని కోరారు. అయినప్పటికీ మహిళా కమిషన్ మాత్రం.. ఆ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాల్సిందే అంటూ నటుడికి నోటీసులు ఇచ్చింది.

# పంచాయతీలకు ఇచ్చే నిధులు నీ అబ్బ సొమ్ము కాదు

- సెమీ ఫైనల్ ఫైనల్ ఎన్నికలు ముందున్నయ్
- పంచాయితీ ఎన్నికలు క్వార్టర్ మాత్రమే
- రెండేళ్లలో గ్రామాలను పడావు పెట్టిన ఘనత రేవంత్ది
- మళ్లీ కెసిఆర్ సిఎం కావాలన్నదే జనం మాట
- ఒక్క భాషలో తిడితే..మూడు భాషల్లో తిడుతా
- మహబూబాబాద్ సర్పంచ్ల సభలో కెటిఆర్ ఎదురుదాడి



మహబూబాబాద్, డిసెంబరు27 : రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమేనని, సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు ముమ్ముందు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా కూడా అద్భుత ఫలితాలు సాధించాలని సూచించారు. మహబూబాబాద్లో సర్పంచ్లో సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలె, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలె' అన్నది మనందరి కోరిక, ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక అని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలే సెమీఫైనల్. ఆ తర్వాత 2028 అసెంబ్లీ ఎన్నికలు ఫైనల్ అన్నారు. ఈ అన్ని దశల్లో అద్భుత ఫలితాలు సాధిస్తూ ఫైనల్లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు.. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నదే మనందరి కోరిక. ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక. ఎందుకంటే పాడై పోయిన వ్యవసాయాన్ని బాగుచేసింది కేసీఆర్. రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్' అని గుర్తు చేశా-ారు. 'ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది కేసీఆర్. వ్యవసాయం కోసం 24 గంటల కరెంటు ఇచ్చింది కేసీఆర్. వెనుకబడ్డ మహబూబాబాద్ను జిల్లా కేంద్రం చేసింది కేసీఆర్. మహబూబాబాద్లో ఒక మెడికల్ కాలేజీని, ఒక నర్సింగ్ కాలేజీని, ఒక సూపర్స్పెషాలిటీ హాస్పిటల్ను పెట్టింది కేసీఆర్. అందుకే మల్లొక్కసారి కేసీఆర్ అధికారంలోకి రావాలె అంటున్న' అని కేటీఆర్ చెప్పారు. గ్రామ పంచాయతీలకు ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులు ఎవని అత్త సొమ్ము కాదని కేటీఆర్ అన్నారు. మీ పంచాయతీకి నిధులు ఇవ్వం అని బెదిరిస్తారని, ఆ నిధులు ఎవని అబ్బ సొత్తో, అత్త సొమ్మో కాదని వ్యాఖ్యానించారు. మహబూబాబాద్లో మనం ఎన్ని పంచాయతీలు గెలిచినం అన్నది లెక్కగాదు. మనం నూట ముప్పయో.. నూటా నలభయో గెలిచినం. వాళ్లు తొండిచేసి మనం గెలిచిన మరో పదో, ఇరవయో పంచాయ తీలను లాక్కున్నరు. అయినా మనం బాధపడేది లేదు. భయపడేది లేదు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచి వచ్చిన సర్పంచ్ సోదరులారా.. ఇప్పుడు మీ మీద ఒత్తిడి ఉంటది. మీ ఎమ్మెల్యే మీకు నిధులు ఇయ్యనంటడు. మీకు ఇందిరమ్మ ఇళ్లు ఇయ్యనంటడు. మిమ్మల్ని ఇబ్బంది పెడుతడు. కానీ నేను ఒక్కటే చెబుతున్నా.. మీమీ గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి అబ్బ సొత్తో, ఎవరి అత్త సొమ్మో కాదు. అది ప్రభుత్వ సొమ్ము' అని చెప్పారు. గ్రామంలో మీదే పవర్. పంచాయతీకి వచ్చే నిధులను ఏ ఎమ్మెల్యే, ఏ ఎంపీ అడ్డుకోలేడు. అడ్డుకునే ప్రయత్నం చేసినా అది చెల్లదని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక రెండేళ్లలో పల్లెలు మాసిపోయినయ్. ట్యాంకర్లల్ల నీళ్లు పోసేటోడు లేడు. ట్రాక్టర్లలో డీజిల్ పోసెటోడు లేడు. కరెంటు బుగ్గపోతే పెట్టించేటోడు లేడు. పారిశుద్ధ్యం కూడా సక్కగ లేదు. అందుకే నేను బీఆర్ఎస్ తరపున గెలిచిన సర్పంచ్లను కోర-ుతున్నా. మీ పని తీరు ఈ ముఖ్యమంత్రికి, మంత్రులకు సిగ్గొచ్చే విధంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ నేతలు గెలిచిన 4 వేల ఊళ్లు కళకళలాడు తున్నయ్.. మిగతా ఊళ్లు వెలవెలబోతున్నయ్' అనే చెప్పుకునే విధంగా మీరు పనులు చేయాలని, మిమ్మల్ని చూసి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు రావాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇచ్చే బాపతు కాదని, అవ-సరమైతే మీ మెడల పుస్తెల తాడు ఎత్తుకపోయే రకమని కేటీఆర్ విమర్శించారు. అడ్డిమార్ గుడ్డిదెబ్బల సీఎం అయిన రేవంత్రెడ్డి సంతోషంగా ఉండక.. పొద్దున లేస్తే కేసీఆర్ను తిట్టుడు, ఏడ్సుడు తప్ప ఇంకో పని చేస్తలేడని ఎద్దేవా చేశారు. కొన్ని రోజులు ఫోన్ ట్యాపింగ్ అంటడు. కొన్ని రోజులు ఫార్ములా-ఇ అంటడు. ఎనకటికి ఎవడో ముఖం బాగలేక అద్దం పగులగొట్టుకున్నడట. రేవంత్రెడ్డి తీరు గూడా గట్లనే ఉన్నది. తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది.. 'కట్టిన ఇళ్లు, పెట్టిన పొయ్యి' లెక్క చేతుల పెడితే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు' అని కేటీఆర్ మండిపడ్డారు. 'ఆడబిడ్డలకు ఇస్తనన్న నెలకు రూ. 2,500 సంగతి ఏమైందంటే.. నీ గుడ్లు పీకి గోటీలు ఆడుత అంటడు. రైతులకు ఇస్తనన్న రూ. 15 వేల రైతుబంధు ఏమైం దంటే.. నీ పేగులు తీసి మెడల ఏసుకుంట అంటడు. ఇసుంటి మాటలే తప్ప, పని చేసుడు చేతగాదు. అత్తకు రూ. 4 వేలు అంటివి, కోడలికి రూ. 2 వేలు అంటివి. నిరుద్యోగులకు రూ. 4 వేల నిరుద్యోగ భృతి అంటివి. తులం బంగారం అంటివి. నీ బొంద అంటివి. ఏడబాయె ఇయ్యన్నీ' అని దుమ్మెత్తి పోశారు. పాలిచ్చే బర్రెను అమ్మి, తన్నే దున్న పోతును తెచ్చుకున్నం' అని బాధపడుతున్నరు. ఇప్పట ికైనా గుర్తు పెట్టుకోండి. కేసీఆర్ ఎవరికి బీఫామ్ ఇస్తే వాళ్లనే గెలిపించండి. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ బీఫామ్ ఇచ్చిన నేతలనే గెలిపించాలె. ఎందుకంటే మీరంతా ఒక్కటే గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. ఇకపోతే ఇటీవల కేసీఆర్ ప్రెస్మీట్ పెట్టంగనే రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడటంపై మండిపడ్డారు. రేవంత్రెడ్డి నువ్వు ఒక్క భాషల తిడితే.. నేను మూడు భాషలల్ల తిడుత అని హెచ్చరించారు. ÷కిసీఆర్ ప్రెస్ మీట్ల కనబడంగనే కొంతమందికి అజీర్తి అయితున్నది. ఇష్టమొచ్చినట్లు మొరుగుతున్నరు. రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిని, రెండు సార్లు ముఖ్యమంత్రి అయిన నాయకుడిని పట్టుకుని ఎట్లబడితె అట్ల అంటున్నరు. ఓసారి కాలు విరిగింది అని సంతోషపడ్డరు. ఓసారేమో ఆయన సచ్చిపోవాలె అని శాపనార్థాలు పెట్టిండ్రు. ఇది మంచి పద్ధతేనా..? మాకు రావా మాటలు..? మాకు రావా బూతులు..?' అని కేటీఆర్ మండిపడ్డారు. 'రేవంత్రెడ్డీ.. నీకు నేను ఒక్కటే చెబుతున్నా. నీకు ఒక్క భాష మా-త్రమే వచ్చు. నాకు మూడు భాషలు వచ్చు. నువ్వు తిట్టాలనుకుంటే ఒక్కటే భాషల తిడుతవ్. నేను తలుచుకుంటే నిన్ను మూడు భాషలల్ల తిడుత ఏమనుకుంటున్నవో అని హెచ్చరించారు.. ఇక్కడున్న మా అక్కలను, అన్నలను అడిగి గోర్మాటి భాషల కూడా తిడుత. లంబాడ సోదరుల భాష నేర్చుకుని అండ్ల గూడా తిడుత అన్నారు.



## కాంగ్రెస్ ఏడో గ్యారెంటీ ఇదేనా


### ప్రభుత్వం తీరుపై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్, డిసెంబరు27 : ప్రజల గొంతుక అయిన జర్నలిస్టులను అరెస్టు చేయడం, నిర్బంధించడం కాంగ్రెస్ నిరంకుశత్వానికి నిదర్శనమని.. ప్రజాస్వామిక పరిరక్షణ అంటూ కాంగ్రెస్ ఇచ్చిన ఏడవ గ్యారంటీ ఇదేనా .? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జర్నలిస్టుల సమస్యలపై శాంతియుతంగా వినతి పత్రాలు ఇచ్చేందుకు వెళ్లిన జర్నలిస్ట్ నేతలను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు. ఇది కేవలం నేతల అరెస్టు మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే జర్నలిస్టుల గొంతును పోలీసు బలగాలతో నొక్కేసే కుట్ర అని ఆయన విమర్శించారు. కొత్త జీవో సాకుతో జర్నలిస్టుల అక్రిడిటేషన్లలో కోత విధించడం ద్వారా ప్రభుత్వం వారి ప్రాథమిక హక్కులను కాలరాస్తోందని, ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం నిరంకుశత్వానికి నిదర్శనమని కేటీఆర్ మండిపడ్డారు. ప్రజలను మభ్య పెట్టేందుకు వచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ప్రజాస్వామిక పరిరక్షణ పేరుతో ఇచ్చిన ఏడవ గ్యారెంటీ అంటే జర్నలిస్టులను అరెస్టు చేయడమేనన్నారు. క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేయాల్సింది పోయి, ఉన్న వాటిని తొలగించడం ద్వారా ప్రభుత్వం వారి ఉపాధిని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్ట్ ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వం విడుదల చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని అన్నారు. మారుతి సాగర్, రమేశ్ హజారి, యోగానంద్, విష్ణువర్ధన్ రెడ్డి, రమణ కుమార్, కడకంచి వెంకట్ వంటి కీలక నేతలను అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను, నిర్బంధాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ, అక్రిడిటేషన్ల పునరుద్ధరణ కోసం సాగే పోరాటంలో బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మహిళల వస్త్రధారణపై మాట్లాడరాదు

- వారి స్వేచ్ఛను భంగం కలిగించరాదు
- శివాజీ వ్యాఖ్యలపై నటుడు నాగబాబు

హైదరాబాద్, డిసెంబర్27 : మహిళల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై మెగా బ్రదర్ నాగబాబు తీవ్రంగా స్పందించారు. ఈ అంశంపై నాగబాబు మాట్లాడుతూ సమాజంలో ఇంకా బలంగా కొనసాగుతున్న పురుషాధిక్య ఆలోచనలను తీవ్రంగా ఖండించారు. మహిళలు ఏ దుస్తులు ధరించాలనే విషయంపై ఎవరికీ సూచనలు చేసే హక్కు లేదని స్పష్టం చేస్తూ, ఇన్స్టాగ్రామ్ వేదికగా సుదీర్ఘ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వై-రల్గా మారింది. తాను రాజకీయ నాయకుడిగా గానీ, సినిమా ఇండస్ట్రీకి చెందిన నటుడిగా గానీ కాకుండా, ఒక సామాన్య పౌరుడిగా ఈ అంశంపై మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. ఇటీవల మహిళల దుస్తులపై కొందరు చేస్తున్న వ్యాఖ్యలు సమాజంలో ప్రమాదకరమైన ఆలోచనలకు దారి తీస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా శివాజీ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ఇవి మోరల్ పోలీసింగ్కు దారితీసే మాటలని, ఇలాంటి ఆలోచనలు సమాజానికి హానికరమని అన్నారు. 'ఆడపిల్ల ఎలా ఉండాలి, ఏ దుస్తులు వేసుకోవాలి, ఎలా మాట్లాడాలి అన్నదానిపై ప్రతి ఒక్కరూ తీర్పులు చెప్పడం మానాలి. ఇది రాజ్యాంగానికి విరుద్ధం. మహిళల స్వేచ్ఛను కట్టడి చేసే హక్కు ఎవరికీ లేదు' అని నాగబాబు వ్యాఖ్యానించారు. మహిళలు ఏ దు-స్తులు ధరించాలో చెప్పే అధికారం పురుషులకు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారిని సమర్థించే మహిళలను చూసి తనకు బాధ కలుగుతుందని కూడా చెప్పారు. సమాజం ఏమనుకుంటుందో, భర్త ఏమనుకుంటాడో అన్న భయంతో కొందరు మహిళలు కూడా ఈ మోరల్ పోలీసింగ్కు మద్దతు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాషన్ కాలానుగుణంగా మారుతుందన్న నాగబాబు.. మహిళల దుస్తులను బట్టి వారి క్యారెక్టర్ను అంచనా వేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఒకప్పుడు తానూ ఇలాంటి ఆలోచనలతోనే మాట్లాడిన సందర్భాలు ఉన్నాయని, కానీ ప్రపంచాన్ని అర్థం చేసుకున్న తర్వాత తన ఆలోచనలను మార్చుకున్నానని చెప్పారు. 'నాకేం హక్కు ఉంది మహిళల గురించి తీర్పులు చెప్పడానికి ?' అని తాను తనను తానే ప్రశ్నించుకున్నానని తెలిపారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు వారి దుస్తుల వల్ల కాదని, అది పూర్తిగా పురుషుల క్రూరత్వం, పశుబుద్ధి వల్లేనని నాగబాబు ఘాటుగా వ్యాఖ్యానించారు. కొంతమంది పురుషులు మహిళలను విలాస వస్తువుల్లా చూస్తున్నారని, అలాంటి ఆలోచనలు ఉన్నవారికి మహిళ ఏ దుస్తులు వేసుకున్నా తేడా ఉండదని అన్నారు. సమస్య మహిళల దుస్తుల్లో కాదని, మగవారి ఆలోచనల్లో ఉందని స్పష్టం చేశారు. ప్పటి సమాజం ఇంకా మహిళలను పూర్తిగా రక్షించే స్థాయికి చేరలేదని నాగబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మహిళలు తమ భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలని సూచించారు. అయితే దీన్ని మహిళలపై భారం వేయడంగా



చూడకూడదని, ప్రభుత్వాలు సరైన రక్షణ కల్పించడంలో విఫలమవుతున్నాయనే నిజాన్ని గుర్తించాలన్నారు.మనం ప్రస్తుతం ఏఐ జనరేషన్లో ఉన్నామని, అయినా మహిళలపై పాతకాలపు ఆలోచనలతో మాట్లాడే పురుషుల మనస్తత్వాన్ని ఇకనైనా ఖండించాలని నాగబాబు పిలుపునిచ్చారు. 'ఆడవారిని అవమానించిన ఏ మగవాడు చరిత్రలో బాగుపడిన దాఖలాలు లేవు. ద్రౌపదిని అవమానించిన కౌరవుల గతి మనందరికీ తెలుసు'అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వీడియోలో హైలైట్గా నిలిచాయి. ఈ విషయాలపై మాట్లాడితే విమర్శలు వస్తా-యని తెలిసినా, మౌనంగా ఉండటం తప్పేనని నాగబాబు చెప్పారు. మహిళల స్వేచ్ఛను హరించే మాటలు మాట్లాడటం నేరమని, అలాంటి ఆలోచనలను సమర్థించడం కూడా అంతే ప్రమాదకరమని హెచ్చరించారు. మహిళలు ఇకనైనా ప్రశ్నించాలని, మోరల్ పోలీసింగ్కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మొత్తానికి.. మహిళల వస్త్రధారణపై శివాజీ వ్యాఖ్యలకు ప్రతిగా నాగబాబు చేసిన ఈ ఘాటైన వ్యాఖ్యలు సమాజంలో జరుగుతున్న మోరల్ పోలీసింగ్, లింగ వివక్షపై మరోసారి పెద్ద చర్చను తెరపైకి తెచ్చాయి. మహిళల స్వేచ్ఛ, గౌరవం, భద్రతపై ఆలోచించాల్సిన సమయం వచ్చిందని ఆయన చేసిన పిలుపు ప్రస్తుతం సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన వస్తోంది.

## "స్కానింగ్ వివరాలు తప్పనిసరి"

### పీసీపీఎన్‌డీటీ చట్టంపై అడ్వైజరీ కమిటీ సమీక్ష



**శెనార్తి మీడియా, మంచిర్యాల:**

జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాల్లో స్కానింగ్ చేసిన పూర్తి వివరాలను నిర్ణీత నమూనాలో తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిత అన్నారు. శనివారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో పీసీపీఎన్‌డీటీ చట్టం అమలుపై జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో 53 స్కానింగ్ కేంద్రాలు పనిచేస్తున్నాయని, వీటిలో నాలుగు ప్రభుత్వ, 49 ప్రైవేటు కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో లింగ నిర్ధారణకు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు, పోస్టర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. గర్భవతుల స్కానింగ్ వివరాలను ఫారమ్%-%ఎఫ్‌లో నమోదు చేసి సంతకం తీసుకోవాలని, కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పీసీపీఎన్‌డీటీ పోర్టల్‌లో నమోదైన వివరాలను సమీక్షించి తగు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. చట్టంపై విస్తృత అవగాహన కల్పించేందుకు మండలాల వారీగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడ్వైజరీ కమిటీ సభ్యులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచుల సంఘం కార్యవర్గం



**శెనార్తి మీడియా, బోథ్:**

బోథ్ మండల సర్పంచుల సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కౌఠ బి గ్రామ సర్పంచ్ ఓరుగంటి స్వామిని మండల అధ్యక్షుడిగా, కరత్వాడ గ్రామ సర్పంచ్ దుర్వ విశ్వేశ్వర్ రావును ప్రధాన కార్యదర్శిగా సర్పంచులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సర్పంచుల సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున కృషి చేస్తామని తెలిపారు. మండలంలోని సర్పంచుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు



**శెనార్తి మీడియా, మంచిర్యాల:**

మంచిర్యాల నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని తిలక్ నగర్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ మజీద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ యువ నాయకుడు రేగుంట వెంకటేష్‌తో పాటు సుమారు 150 మంది యువకులు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చేరికల సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుదారి తిరుపతి, పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**శెనార్తి మీడియా, మంచిర్యాల:**

రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణ కాలేజీ గ్రౌండ్‌లో అటల్ బిహారీ వాజ్‌పేయి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ రెండో లీగ్ శనివారం ప్రారంభమైంది. బీజేపీ గర్మిళ్ల జోన్ అధ్యక్షుడు అమీరిశెట్టి రాజుకుమార్ టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. క్రీడల్లో పాల్గొన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరింత ప్రతిభ కనబరిచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జయరాం రావు, స్వామి రెడ్డి, రమణారావు, రాకేష్ రెయిన్వా, రెడ్డి మల్ల అశోక్, చిరంజీవి, రాజబాబు, కుమారస్వామి, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలు చెల్లించాలి

**శెనార్తి మీడియా, మంచిర్యాల:**

ఆశా వర్కర్ల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆశా వర్కర్లు కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం, రూ.50 లక్షల బీమా, మట్టి




ఖర్చులకు రూ.50 వేలు చెల్లిస్తామని ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని పేర్కొన్నారు. లెప్రసీ, ఎండిఏ సర్వేలకు సంబంధించిన బకాయిలు కూడా చెల్లించలేదని తెలిపారు. ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సమ్మక్క మాట్లాడుతూ, ఆశా వర్కర్లతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని విమర్శించారు. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు శోభ, విజయలక్ష్మి, నాగుబాయ్, పద్మ, సీఐటీయు నాయకులు ఎస్. వెంకటస్వామి, గోమాస ప్రకాష్, చల్లూరి

## జీవో 252కు వ్యతిరేకంగా జర్నలిస్టుల నిరసన





**శెనార్తి మీడియా, మంచిర్యాల:**

జర్నలిస్టుల హక్కులను కాలరాసే జీవో 252ను వెంటనే సవరించాలని డిమాండ్ చేస్తూ ఐక్య జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు నిరసన చేపట్టారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అక్రెడిటేషన్ల విషయంలో ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. కొత్త జీవో అమలుతో వేలాది జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయి రిపోర్టర్ల వ్యవస్థను రద్దు చేయడం, కోటాలను తొలగించడం అన్యాయమని తెలిపారు. విద్యార్హతల పేరుతో అనుభవాన్ని పక్కన పెట్టడం సరికాదని, మండలానికి ఒక్క అక్రెడిటేషన్ కార్డు పరిమితి విధించడం జర్నలిస్టులపై ఆంక్షలేనని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పత్రికలు, స్థానిక మీడియాను దెబ్బతీసేలా జీవో ఉందని విమర్శించారు. జీవో 252ను పునరాలోచించి సవరించాలని కోరుతూ కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బహుజన ఐక్యత బలోపేతం



### చెన్నూరులో బీసీ ఎస్టీ ఐక్య జేఏసీ ఏర్పాటు

**శెనార్తి మీడియా, మంచిర్యాల (చెన్నూర్):**

రాజకీయ పార్టీలకతీతంగా చెన్నూర్ నియోజకవర్గంలో బీసీ-ఎస్సీ-ఎస్టీ వర్గాల ఐక్యతను బలోపేతం చేయాలనే లక్ష్యంతో బీసీ -ఎస్సీ -ఎస్టీ ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సిద్ధి రమేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో బహుజన వర్గాలు ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక అన్యాయాలపై చర్చించారు. స్థానిక సంస్థల నుంచి శాసనసభ వరకు తగిన ప్రాతినిధ్యం, రిజర్వేషన్లు, అభివృద్ధి ఫలాలు అందడం లేదని నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు కమిటీలను విస్తరించి, ప్రజా సమస్యలపై ఉద్యమాత్మక కార్యాచరణ చేపట్టాలని సమావేశం తీర్మానించింది. బహుజనుల ఆత్మగౌరవం, హక్కులు, అధికార సాధనే లక్ష్యంగా జేఏసీ ముందుకు సాగుతుందని సిద్ధి రమేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, మేధావులు, యువత ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా కమిటీ బలోపేతంపై ప్రత్యేక సమావేశం



**శెనార్తి మీడియా, బోథ్:**

కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసే దిశగా నూతన జిల్లా కమిటీ కార్యవర్గ ఏర్పాటు చేస్తామని పిసిసి అబ్జర్వర్ ఆడే గజేందర్ తెలిపారు. భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పిసిసి అబ్జర్వర్లు ఆడే గజేందర్, గౌరి సతీష్ కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని అందరి సమ్మతితో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త పాత్ర కీలకమని, కష్టపడే కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



## 'గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు"

**శెనార్తి మీడియా, మంచిర్యాల (కాసిపేట):**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామంలో శనివారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ సరిత పర్యవేక్షణలో జరిగిన ఈ వైద్య శిబిరాన్ని గ్రామ ఉప సర్పంచ్ గోపు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ పార్వతి మల్లేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ఉడుతల రాజన్న యాదవ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సరిత మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల జీవాల్లో నట్టల ఉధృతి పెరిగే ప్రమాదం ఉందన్నారు. ముందస్తు నివారణ చర్యలతో పశుసంపదను కాపాడుకోవచ్చని, ఆరోగ్యవంతమైన పెంపకంతోనే గొర్రె కాపరులు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని తెలిపారు. ఉప సర్పంచ్ గోపు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, పశువైద్య శాఖ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీ. సంతోష్, పీ. రవీందర్, గోపాలమిత్ర శ్యామ్, అల్లంల కుమార్, బాషవేణి సంపత్, కొమురయ్య, ఎర్రయ్యతో పాటు గ్రామంలోని పశు పోషకులు పాల్గొన్నారు.



## విరాళాల సేకరణను విజయవంతం చేయాలి

**శెనార్తి మీడియా, మంచిర్యాల:**

జన్ కళ్యాణ్ దివస్ సందర్భంగా చేపట్టిన విరాళాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఎస్పీ స్టేట్ కో%-%ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం పిలుపునిచ్చారు. మంచిర్యాల పట్టణంలోని నీలకంఠేశ్వర హాస్పిటల్ ప్రాంగణంలో నిర్వహించిన జన్ కళ్యాణ్ దివస్ రివ్యూ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగ పరిరక్షణ, బహుజనుల ఆత్మగౌరవం, రాజకీయ అధికార సాధన కోసం బహుజన్ సమాజ్ పార్టీకి విరాళాలు అందించాలని కోరారు. ఆసిఫాబాద్%-%మంచిర్యాల జిల్లాల పరిధిలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి నాయకులు పాల్గొన్నారని తెలిపారు. జనవరి 2వ తేదీ వరకు మూడు లక్షల రూపాయల విరాళాల సేకరణ లక్ష్యంగా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ కాదసి రవీందర్, జిల్లా ఇంచార్జ్‌లు నాగుల కిరణ్ బాబు, దాగం శ్రీనివాస్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు తుకారాం తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణలో రామగుండం
# పోలీసుల గణనీయ పురోగతి

- 2024తో పోలిస్తే ప్రధాన నేరాల్లో స్పష్టమైన తగ్గుదల
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**శెనార్తి మీడియా, రామగుండం :**

2025 సంవత్సరంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణలో గణనీయమైన పురోగతి సాధించినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. 2024తో పోలిస్తే హత్యలు, దోపిడీలు, హత్యాయత్నాలు, ఇళ్లలో దొంగతనాలు, అత్యాచారం, అల్లర్లు, మోసం వంటి ప్రధాన నేరాల్లో స్పష్టమైన తగ్గుదల నమోదైందన్నారు. ఇది సమర్థవంతమైన ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా వ్యవస్థ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, శాఖల మధ్య సమన్వయం ఫలితమని పేర్కొన్నారు. కొన్ని విభాగాల్లో అపహరణలు, తీవ్రమైన గాయాల కేసులు, చిన్నపాటి దొంగతనాల్లో స్వల్ప పెరుగుదల కనిపించినప్పటికీ, సీసీ కెమెరాల విస్తరణ, నిరంతర పట్రోలింగ్, ఆకస్మిక వాహన తనిఖీలు, కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాల ద్వారా నేరాల గుర్తింపు, విచారణ, స్పందన మరింత బలోపేతమైందన్నారు. ఈ చర్యల వల్ల ప్రజా భద్రత మెరుగుపడి, పోలీసులపై ప్రజల విశ్వాసం మరింత పెరిగిందని తెలిపారు.

**ఆస్తి నేరాలు – రికవరీలో మెరుగుదల**

2025లో ఆస్తి సంబంధిత నేరాల్లో రికవరీ శాతం 22 శాతం పెరిగిందని కమిషనర్ వివరించారు. దొంగిలించిన బంగారం, నగదు, ద్విచక్ర వాహనాలు, ఇతర విలువైన వస్తువులను తక్కువ సమయంలో గుర్తించి బాధితులకు అప్పగించడంలో పోలీసులు సమర్థంగా వ్యవహరించారని చెప్పారు. ప్రత్యేక బృందాల ఏర్పాటు, నిందితుల కదలికలపై సాంకేతిక నిఘా, పాత నేరస్తులపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ వల్ల ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని వెల్లడించారు.

**ఎన్నికలు, శాంతిభద్రతల నిర్వహణ**

2025లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు, గ్రామపంచాయతీ ఎన్నికలను పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. వేలాది మంది పోలీసు సిబ్బంది, సాయుధ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, ముందస్తు సమీక్షలు, ఫ్లాగ్ మార్చ్‌లు, అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు భరోసా కల్పించామని చెప్పారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం, గంజాయి, నగదు, పీడీఎస్ బియ్యం పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

**సైబర్ నేరాలు – బాధితులకు ఊరట**

సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించామని అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఆన్‌లైన్ మోసాలు, బ్యాంక్ ఖాతాల మోసాలు, ఫోన్ కాల్ ఆధారిత మోసాలపై వేగంగా స్పందించి, బాధితులకు కోల్పోయిన మొత్తంలో కోట్ల రూపాయలను రికవరీ చేసి తిరిగి ఇప్పించినట్లు చెప్పారు. సిమ్ బాక్స్ మోసాలు, నకిలీ లింకుల ద్వారా జరుగుతున్న మోసాలను ఛేదించి నిందితులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

**మహిళలు, పిల్లల భద్రత**

మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. షీ టీమ్స్ ద్వారా ఈవ్ టీజింగ్ ఘటనలపై కఠిన చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాల ద్వారా తప్పిపోయిన వందలాది బాలలను గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు వివరించారు. మహిళలకు సంబంధించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించేలా ప్రత్యేక వ్యవస్థను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

**రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ**

రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఈ–చలాన్లు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని తెలిపారు. "అరైవ్... అలైవ్" కార్యక్రమం కింద రవాణా శాఖతో కలిసి సంయుక్త తనిఖీలు నిర్వహించి అవగాహన కల్పించామని చెప్పారు. ఈ చర్యల వల్ల ప్రమాదాల సంఖ్యలో స్వల్ప తగ్గుదల కనిపించిందని పేర్కొన్నారు.

**భవిష్యత్ లక్ష్యాలు**

రాబోయే రోజుల్లో నేరాల నియంత్రణ, మహిళల భద్రత, సైబర్ నేరాల అరికట్టడం, ట్రాఫిక్ క్రమశిక్షణపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో రామగుండం పోలీస్ కమిషనరేట్‌ను మరింత సురక్షితంగా మార్చడమే లక్ష్యమని తెలిపారు.

# నేర నియంత్రణలో రికార్డు పురోగతి

**మొత్తం నేరాల్లో 16.84 శాతం తగ్గుదల**
**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

**, కరీంనగర్, డిసెంబర్27 :**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2025 సంవత్స రానికి గాను నేరాల నియంత్రణలో గణనీయమైన పురోగతి సాధించినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. శనివారం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వార్షిక నేర సమీక్ష నివేదికను విడుదల చేశారు. గత ఏడాది 2024తో పోలిస్తే 2025లో మొత్తం నేరాల సంఖ్యలో 16.84 శాతం తగ్గుదల నమోదైందని కమిషనర్ వివరించారు. నేరాల నియంత్రణకు తీసుకున్న కట్టుదిట్టమైన చర్యలు, సాంకేతికత వినియోగం వల్ల ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.

ఘోర నేరాల్లో 9.09 శాతం తగ్గుదల నమోదు కాగా, మహిళలపై జరుగుతున్న నేరాలు 5.18 శాతం తగ్గుముఖం పట్టాయని వెల్లడించారు. ఆస్తి నేరాల రికవరీలో 24 శాతం వృద్ధి సాధించి, రూ.2.04 కోట్ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించామని గౌస్ ఆలం తెలిపారు. ఈ ఏడాది 2,437 సైబర్ ఫిర్యాదులు అందగా, 280 కేసులు నమోదు చేసి బాధితులకు రూ.1.10 కోట్లను తిరిగి ఇప్పించినట్లు చెప్పారు. CEIR పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న 500కు పైగా మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేశామని వివరించారు.

మహిళలు, పిల్లల భద్రతకు SHE టీమ్స్, భరోసా కేంద్రాలు సమర్థవంతంగా పనిచేశాయని తెలిపారు. మానవ అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా 9 మంది బాధితులను సురక్షితంగా రక్షించామని చెప్పారు. డ్రగ్స్ రహిత సమాజం లక్ష్యంగా 29 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు, అక్రమ ఇసుక రవాణాపై 170 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

2025లో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. శ్రీరామనవమి నుంచి క్రిస్మస్ వరకు అన్ని పండుగలను ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా మతసామరస్యంతో నిర్వహించడంలో ప్రజల సహకారం కీలకమైందని కొనియాడారు.

ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా 3.83 లక్షల ఈ–చలాన్లు, లేజర్ గన్ ద్వారా 17,491 కేసులు నమోదు చేశామని తెలిపారు. ఈ చర్యల వల్ల రోడ్డు ప్రమాదాల్లో స్వల్ప తగ్గుదల కనిపించిందని చెప్పారు. ప్రజా స్నేహిత పోలీసింగ్, ఆధునిక సాంకేతికతతో కరీంనగర్‌ను మరింత సురక్షిత నగరంగా తీర్చిదిద్దుతామని గౌస్ ఆలం స్పష్టం చేశారు . ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, రిజర్వు ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్‌తో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుష్టు లక్షణాల గుర్తింపులో అప్రమత్తత అవసరం

**శెనార్తి మీడియా, శంకరపట్నం:**



కుష్టు సర్వేలో లక్షణాల గుర్తింపులో ఆశ కార్యకర్తలు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా అడిషనల్ డీఎంహెచ్ఓ లెప్రసీ అధికారి డాక్టర్ సుధా రాజేంద్ర ప్రసాద్ సూచించారు. శనివారం కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 18వ తేదీ నుంచి కొనసాగుతున్న ఎల్‌సీడీసీ కుష్టు సర్వేలో భాగంగా ఫీల్డ్ స్థాయిలో జరుగుతున్న పనితీరును పరిశీలించారు. బుదురు రంగు, ముదురు రాగి రంగు, తెల్లటి మచ్చలు, స్పర్శ లేని మచ్చలు కనిపిస్తే అవి అనుమానాస్పద కుష్టు లక్షణాలుగా భావించి వెంటనే ఆశ కార్యకర్తల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి అనుమానిత కేసును తప్పనిసరిగా పరిశీలించి నిర్ధారణ చేయాలని అధికారులకు స్పష్టం చేశారు ఇలాంటి లక్షణాలు ఎవరిలోనైనా కనిపిస్తే తమ పరిధిలోని ఆశ కార్యకర్తలకు వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రావణ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మంతెన శివయ్య, సూపర్వైజర్ భాస్కర్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించాలి

**తిమ్మాపూర్, డిసెంబర్27 :** విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను పెం పొం దించాలని ఎంపిడీఓ రాజీవ్ మల్హోత్ర అన్నారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య –శ్రీనివాస్, ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రలు శనివారం జెడ్పిహెచ్ ఎస్ పాఠశాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రకాలుగా వసతులను కలిగిస్తూ వారు అన్ని రంగాల్లో ముందుకు సాగడానికి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేలా పాఠశాల ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలన్నారు. క్రీడాకారులకు, పాఠశాల విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని, అప్పుడే విద్యార్థులు శారీరక సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నుస్తులాపూర్ గ్రామానికి చెందిన యువకులు, క్రీడాకారులు వ్యాయామం, అథ్లెటిక్స్ తదితర క్రీడలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## "శిక్షణతోనే అత్యవసర సేవల్లో నాణ్యత"

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ**

**శెనార్తి మీడియా, కరీంనగర్:**



108 అత్యవసర సేవల ఉద్యోగులు మరింత సమర్థవంతంగా వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆవరణలో 108 అత్యవసర ఉద్యోగులకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన 108 ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సన మాట్లాడుతూ, 108 ఉద్యోగులు ప్రస్తుతం మంచి సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి శిక్షణ తరగతులు నిర్వహించడం వల్ల ఉద్యోగుల నైపుణ్యం మరింత మెరుగుపడుతుందని చెప్పారు. భవిష్యత్‌లో కూడా అదే స్థాయిలో సేవలు కొనసాగించాలని సూచించారు. 108 హెడ్ ఆఫీస్ నుంచి వచ్చిన క్లినికల్ ఇన్స్ట్రక్టర్ టి సుమన్ శిక్షణ తరగతులను నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన వైద్య చర్యలపై ఉద్యోగులకు ప్రాయోగిక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 108 జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## గన్నేరువరం జీపీ పాలకవర్గానికి సన్మానం

**సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను అభినందించిన రసమయి**



**శెనార్తి మీడియా, గన్నేరువరం**

గన్నేరువరం మండల కేంద్రంలో సర్పంచ్ రంగనవేణి లచ్చి నర్సు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం ఘనంగా సన్మానించారు. జీపీ పాలక వర్గాన్ని అభినందించి, గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, మాజీ జెడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ స్వప్నం సుధాకర్, మీసాల ప్రభాకర్, గూడేళ్ల ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు విక్రం రెడ్డి, గూడూరు సురేష్, గొల్లపల్లి రవి, సమ్మెట అనిల్, తాడూరి వంశీధర్ రెడ్డి, బెజ్జంకి మండల అధ్యక్షుడు పాకాల మైపాల్ రెడ్డి, మునిగంటి మల్లయ్య, రామంచ ఈదయ్య, ఘర్షకుర్తి లక్ష్మణ్, అంగారు మల్లయ్య, బొద్దు బాలయ్య, బుర్ర శ్రీనివాస్ పాల్గొన్నారు



## కన్నాపూర్ లో పశువైద్య శిబిరం

**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

మండలంలోని కన్నాపూర్ లో శనివారం పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని 3650 గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందు తాగించారు. కార్యక్రమంలో గొర్రెల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు అడితం ఐలయ్య, సర్పంచ్ నూనె రమ నూనె శ్రీనివాస్, నూనె రాజయ్య, గొర్ల అనిల్ పాల్గొన్నారు. వెటర్నరీ డాక్టర్ మాధవరావు, పశు వైద్య సిబ్బంది అమీర్ ఖాన్, అజహర్ మందుల పంపిణీని పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు ఇచ్చారు.

## సర్పంచుల ఫోరం మండల కార్యవర్గం ఎన్నిక

**శెనార్తిమీడియా, కరీంనగర్:**



రామడుగు మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని మండలకేంద్రంలో శనివారం ఎన్నుకున్నారు. మండలం అధ్యక్షుడిగా లక్ష్మీపూర్ సర్పంచ్ ద్యావ అనంతరెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా వీర్ల నర్సింగారావు, ప్రదాన కార్యదర్శిగా మ్యాకల మహేశ్వరి, ఉపాధ్యక్షులుగా గునుకొండ శైలజ, యండి మోయిజ్ , కార్యదర్శులుగా నునుగొండ అంజలి, కడారి రాజేష్, కోశాదికారిగా శనిగరపు అంజన్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా కత్తి సమత, వేల్పుల మల్లేశం, గాదే మదుకర్ రెడ్డి, బత్తిని భవాని, జాడి శారద,బీమ యశోద ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచులది కీలకపాత్ర అని, సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో అల్గి చైర్మన్ ఉప్పుల అంజనీప్రసాద్, మాజీ జడ్పీటీసీ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు మామిడి తిరుపతి, హరీష్, బీజేపీ రాష్ట్ర నాయకుడు మేకల ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## హనుమాజిపల్లికి బస్సు సౌకర్యం కల్పించాలి



**శెనార్తి మీడియా, గన్నేరువరం:** గన్నేరువరం మండలం హనుమాజిపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ హనుమాజిపల్లి సర్పం చ్ నందికొండ అంజిరెడ్డి, రోజా దంపతులు డిప్యూటీ ఆర్ఎం భూపతి రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజలు రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నార ని, బస్సు సౌకర్యం కల్పిస్తే విద్యార్థులు, ఉద్యోగులు, వృ ద్ధులకు ప్రయోజనం చేకూరుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోమ్మెర రవీందర్ రెడ్డి, నందికొండ తిరుపతిరెడ్డి, నందికొండ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.